# అంతయు నీవే హరి పుండరీకాక్ష

అన్నమాచార్య

అంతయు నీవే హరి పుండరీకాక్ష ।
చెంత నాకు నీవే శ్రీరఘురామ ॥

కులమును నీవే గోవిందుడా నా ।
కలిమియు నీవే కరుణానిధి ।
తలపును నీవే ధరణీధర నా ।
నెలవును నీవే నీరజనాభ ॥

తనువును నీవే దామోదర నా ।
మనికియు నీవే మధుసూదన ।
వినికియు నీవే విట్ఠలుడా నా ।
పెనకముందు నీవే విష్ణు దేవుడా ॥

పుట్టుగు నీవే పురుషోత్తమ ।
కొన నట్టనడుము నీవే నారాయణ ।
ఇట్టే శ్రీ వేంకటేశ్వరుడా నాకు ।
నెట్టన గతి ఇంక నీవే నీవే ॥